క్లుప్తంగా

రగుడు శివారులో పాటల చిత్రీకరణ



సిరిసిల్ల: సిరిసిల్ల పట్టణ శివారులోని రగుడు వద్ద గురువారం అక్షయ మ్యూజిక్ వారు పాటలను చిత్రీకరించారు. జానపద పాటకు అనుగుణంగా డ్యాన్సర్లు నృత్యాలు చేశారు. డైరెక్టర్ శేఖర్ వైరల్, హీరోయిన్ నాగదుర్గ, కెమెరామెన్ కమిలి పటేల్, యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు. సిరిసిల్ల–వేములవాడ ప్రధాన రహదారి పక్కనే మున్సిపల్ దంపు యార్డుకు వెళ్లే దారిలో పాటల చిత్రీకరణ అందరినీ ఆకట్టుకుంది.

బదిలీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందిస్తున్న టీఎస్‌పీటీఏ నాయకులు

వేములవాడఅర్బన్: బదిలీ అయిన ఎస్జీటీలను రేషనలైజేషన్ నిబంధనలతో సంబంధం లేకుండా రిలీవ్ చేయాలని టీఎస్‌పీటీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి ప్రశాంత్‌కుమార్, జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పారిపెల్లి రవికుమార్ కోరారు. ఈమేరకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను వేములవాడలోని తన నివాసంలో కలిసి విన్నవించారు. ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ పాఠశాలలో ఒక్క ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉన్న వారికే ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి మిగిలిన ఖాళీ స్థానాల్లో విద్యావలంటీర్లను నియమించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

వేములవాడ: పట్టణంలోని శామకుంటలో రూ.2.50 కోట్లతో నిర్మించిన నూతన కూరగాయల మార్కెట్లో స్టాల్స్ ఏర్పాటుకు ఈనెల 5 నుంచి 17వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ అన్వేశ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీధి లైసెన్సులు కలిగి ఉండి, కూరగాయలు, పూలు, పండ్లు విక్రయించుకునే వారు అర్హులని తెలిపారు.

పొలంబాటకు పయనం




పొలం పని చేస్తున్న లలిత

ముస్తాబాద్: ఐదేళ్ల ప్రజాసేవకు విరామం దొరికింది. పదవీకాలం ముగిసిన ప్రజాప్రతినిధులు పొలం బాటపట్టారు. మండలంలోని ఆవునూర్ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు సొల్ల లలిత వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. తమకున్న ఐదెకరాల వ్యవసాయ భూమిలో కుమారుడు క్రాంతి కుమార్‌తో పొలం పనులు చేశారు. ప్రజల ఆశీర్వాదంతో ఐదేళ్లు ఎంపీటీసీగా పనిచేశామని, పదవీకాలం ముగియడంతో పొలంబాట పట్టినట్లు ఆమె తెలిపారు.

సంక్షేమ పథకాలు అందించాలి

వేములవాడఅర్బన్: రైతులకు రైతుబంధు, రైతుబీమాతో పాటుసంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించాలని వేములవాడ ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక మహాసభను గురువారం నిర్వహించారు. రైతుకు ప్రభుత్వం నుంచి ప్రతిఫలాలు దక్కాలన్నారు. అనంతరం జిల్లా కో ఆపరేటివ్ అధికారి బుద్ధనాయుడు మాట్లాడుతూ రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి మహాజన సభలో తీర్మానించి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. వైస్ చైర్మన్ లక్ష్మీకాంతారావు, డైరెక్టర్లు తోట రాజు, జేసింత, వెంకటేశ్, అమృత, మల్లేశం, సంజీవ్‌రెడ్డి, లచ్చిరెడ్డి, సురేందర్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గంభీరావుపేట: మండలంలోని దమ్మన్నపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, అక్కాచెల్లెళ్లు నరేష్మా, నవ్య ఇటీవల ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు సాధించగా గురువారం పాఠశాలలో వారిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. నరేష్మా టీజీటీ, జెఎల్, డీఎల్ వంటి గురుకుల ఉద్యోగాలు, నవ్య సాఫ్ట్‌వేర్ ఉద్యోగం సాధించడంపై అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు సంపత్ కుమార్, రాజు, కొమురయ్య, నారాయణ, కవిత, విజయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట మండలం ముస్కానిపేటలో బుధవారం రాత్రి ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ క్రైం, గంజాయి, ట్రాఫిక్ అంశాలపై గ్రామస్తులకు వివరించారు. నిబంధనలు పాటించాలని సూచించారు.

ఏళ్లుగా సాగు..తున్నాయి



బందనకల్‌లో అసంపూర్తిగా పాఠశాల భవనం



అంబేద్కర్‌నగర్‌లో పిల్లర్ల స్థాయిలోనే నిలిచిన పాఠశాల భవనం

- మండలంలోని పలు పాఠశాలల్లో అసంపూర్తిగా తరగతి గదుల నిర్మాణం
- నిధులు లేమితో నిలిచిన నిర్మాణాలు
- వరండా, చెట్ల కిందే విద్యాబోధన
- పట్టించుకోని అధికారులు

ముస్తాబాద్: సర్కార్ పాఠశాలల్లో మౌలిక వసతులు కానరావడం లేదు. 'మన ఊరు – మన బడి' కింద పాఠశాలల అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెబుతున్న పాలకులు సర్కారు బడుల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఏళ్ల క్రితమే అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు చేపట్టినా ఇంకా పూర్తికాకపోవంతో విద్యార్థులు చెట్లకిందే చదువుకుంటున్నారు. మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఏళ్లుగా అదనపు తరగతి గదుల నిర్మాణాలు పూర్తికాక విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు పడుతున్నారు.

వానొస్తే ఒకే గదిలో ఐదు తరగతులు

మండలంలోని పోతుగల్ అంబేద్కర్‌నగర్ ప్రాథమిక పాఠశాలలో నలభై మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇక్కడ ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. ఏడాదిన్నరం క్రితం సీఎస్ఆర్ నిధులతోట ప్రైవేట్ కంపెనీ అప్పటి మంత్రి కేటీఆర్ చొరవతో అదనపు గదుల నిర్మాణం చేపట్టింది. పాత భవనం శిథిలావస్థకు చేరగా కొత్తది నిర్మించేందుకు దానిని కూల్చివేశారు. దీంతో ఒకే గదిలో నలభైమంది విద్యార్థులు ఐదు తరగతుల వారు చదువుతున్నారు. దాంతోపాటు చెట్లకింద రెండు తరగతులు, వరండాలో మరో రెండు తరగతులు నిర్వహిస్తున్నారు. వర్షం కురిస్తే ఒకే గదిలోకి విద్యార్థులు చేరాల్సిందే. అదే గదిలో ఆఫీసు, రికార్డులు, మధ్యాహ్న భోజనం వంట సామగ్రి తదితర వస్తువులు ఉంటాయి. బిల్లులు రావడం లేదని పనులు చేపట్టిన వారు వాపోతున్నారు. పాత భవనం ఉన్నా బాగుండేదని, దానిని కూల్చి, కొత్తది నిర్మించకుండా వదిలేయడం ఏంటని తల్లిదండ్రులు వాపోతున్నారు.

నిధులు లేక నిలిచిన నిర్మాణాలు..

మండలంలోని చీకోడు, బందనకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో జీప్లస్ వన్ పద్ధతిలో నాలుగు అదనపు గదుల నిర్మాణాలు మొదలుపెట్టారు. ఐదేళ్లు గడిచినా పనులు ముందుకుసాగడం లేదు. స్లాబ్‌వేసి వదిలేశారు. ప్లాస్టరింగ్, ఎలక్ట్రిసిటీ, పైపులైన్, ఫ్లోరింగ్, తదితర పనులు చేయాల్సి ఉంది. రూ.26 లక్షల వ్యయంతో నాలుగు గదులను నిర్మిస్తుండగా, నిధులు సరిపోవడం లేదని కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు. మూడేళ్లుగా గదులు ఇలాగే ఉన్నాయి. చీకొడులో అదనపు గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బందనకల్‌లో శిథిలావస్థలో ఉన్న గదుల్లోనే విద్యార్థులు చదువులను కొనసాగిస్తున్నారు. నాలుగు గదులకు మరో రూ.26లక్షలు మంజూరైనే పనులు పూర్తవుతాయని అధికారులు తెలపుతున్నారు.

పనులు పూర్తిచేయాలని డిమాండ్

ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మరమ్మతు పనులు చేపట్టింది. బందనకల్, పోతుగల్, చీకొడు గ్రామాల్లోని అదనపు గదులకు ఈ పథకాన్ని వర్తింపజేసి పనులు పూర్తి చేయాలని ఆయాగ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఓవైపు ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తున్నామంటున్న అధికారులు అందుకు అసంపూర్తి భవనాలకు ఈ పథకం కింద నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముస్తాబాద్‌లో ఉన్న ప్రాథమిక పాఠశాల గదులు శిథిలావస్థకు చేరగా మళ్లీ నిర్మించాల్సిన అవసరం ఉంది.

వానొస్తే బడికి రావట్లేదు



పాఠశాల పాత బిల్డింగ్‌ను కూల్చివేసి కొత్తగా పనులు మొదలుపెట్టారు. ఏడాది దాటినా పనులు ఇప్పటివరకు పూర్తికాలేదు. భవనాన్ని నిర్మించేందుకు ఎవరూ ముందుకురావడం లేదు. వర్షం వస్తే పాఠశాలకు రావడం లేదు. ఒకే గదిలో ఐదు తరగతుల విద్యార్థులు ఉంటున్నాం.

– దిశాంత్, రెండో తరగతి, పోతుగల్

పనులు పూర్తిచేయాలి



మండలంలో అసంపూర్తిగా ఉన్న పాఠశాలల భవనాలను వెంటనే పూర్తిచేసి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి. పోతుగల్‌లో పాత భవనం కూల్చకున్నా బాగుండేది. ఇప్పుడు పిల్లర్ల వరకే పనులు చేపట్టి మధ్యలోనే నిలిపివేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

– చీకోటి మహేశ్, పోతుగల్

నిధులు మంజూరుకాలేదు



బందనకల్, పోతుగల్‌లో నిధులు మేరకు పనులు పూర్తిచేశాం. మిగులు పనులకు నిధులు మంజూరు రాలేదు. పోతుగల్‌లో సీఎస్ఆర్ ద్వారా పనులు చేపట్టాం. పనులు ఎందుకు నిలిపివేశారో తెలియదు. శిథిలావస్థలో ఉన్న భవనాలకు ప్రతిపాదనలు తయారు చేస్తున్నాం

– నాగరాజు, ఏఈ

ఘనంగా సత్కారం

వేములవాడరూరల్: ఎంపీటీసీల పదవీకాలం గురువారంతో ముగియడంతో కాంగ్రెస్ పార్టీ రూరల్ ఆధ్వర్యంలో నూకలమర్రిలో వారికి ఘనంగా సత్కారించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలుగా గెలుపొందిన రంగు వెంకటేశంగౌడ్, బొడ్డు శంకరవ్వ రాములు, చెన్నాడి శ్యామల గోవర్ధన్‌రెడ్డిలను మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రొండి రాజు, బీసీ సెల్ అధ్యక్షుడు వంగపల్లి మల్లేశం, మాజీ సర్పంచ్‌లు జైపాల్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లహరి, గ్రామ శాఖ అధ్యక్షుడు పాలకుర్తి పర్శరాములు, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని వెంకట్రావుపేట ఎంపీటీసీ పల్లె మంజుల రవీందర్‌రెడ్డి, నిజామాబాద్‌లో వైస్ఎంపీపీ వంగపెల్లి సుమలత శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఫిరోజ్‌పాషా, జిల్లా నాయకులు నందుగౌడ్, సత్యం, జొగ్రీగ వెంకటేశం తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: ఐదేళ్ల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించిన జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావును ఆయన కార్యాలయంలో గురువారం మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవి లేకున్నా రానున్న రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేశ్‌గౌడ్, నాయకులు సీత్యానాయక్, సుధాకర్‌రావు, అనిల్, కిరణ్, రాకేశ్ పాల్గొన్నారు.

ఎంపీటీసీ పద్మ దంపతులకు..



కోనరావుపేట: వెంకట్రావుపేటలో ఎంపీటీసీని సన్మానిస్తున్న గ్రామస్తులు

గ్రామ అభివృద్ధిలో ప్రజలతో మమేకమై ఐదేళ్లుగా బండలింగంపల్లి ఎంపీటీసీ కొత్తపల్లి పద్మ పనిచేశారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. పదవీకాలం ముగిసిన సందర్భంగా ఎంపీటీసీ దంపతులను మండలకేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు గౌస్, రాజునాయక్, బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, బుచ్చాగౌడ్, లింగంగౌడ్, రాజేందర్, మత్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండల జెడ్పీటీసీ మ్యాకల రవిని అనుపురం గ్రామానికి చెందిన రైతులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పాలకవర్గానికి, కుల సంఘాల సభ్యులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రుద్రంగి: మండల ఎంపీపీ గంగం స్వరూపారాణి, ఎంపీటీసీలు మంచె లావణ్య, కోఆప్షన్ మెంబర్ జెమీలా బేగం పదవీకాలం పూర్తి కావడంతో బీఆర్ఎస్ మండల నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విప్‌ను కలిసిన ఏఎస్పీ




ఆది శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి.

వేములవాడ: ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌ను వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె వెంట డీఎస్పీ నాగేంద్రచారి తదితరులున్నారు.

ప్రతిభా పురస్కారాలు అందజేత

సిరిసిల్లఎడ్యుకేషన్: కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో1961–62 విద్యాసంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఇటీవల పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు గురువారం నగదు పురస్కారాలు అందించారు. బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 4వేలు అందించారు. అలాగే ఇన్‌స్పైర్ అవార్డులో జాతీయస్థాయికి వెళ్లిన జక్కని హేమంత్‌కు రూ. 4వేలు అందించారు. పూర్వ విద్యార్థులు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



గంభీరావుపేట: కేజీ టు పీజీ విద్యాసంస్థల నుంచి ఇంటికి వెళ్తున్న విద్యార్థులు

కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేసి సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు పిలుపునివ్వగా విద్యాసంస్థల బంద్ జిల్లావ్యాప్తంగా గురువారం విజయవంతమైంది. ఎస్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను మూసివేయించారు. – సాక్షి నెట్‌వర్క్

సంక్షిప్త వార్తలు

బెల్ట్‌షాపులపై చర్యలేవి ?

సిరిసిల్లటౌన్: కాంగ్రెస్ పార్టీ ఏడునెలలు గడుస్తున్నా బెల్టు షాపులపై చర్యలు తీసుకోవడం లేదని ఏఐఎఫ్‌టీయూ న్యూ జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం విమర్శించారు. గురువారం సిరిసిల్లలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా చాలా పర్మిట్ రూమ్స్ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయన్నారు. అధికారంలోకి రాగానే బెల్టుషాపులను నిషేధిస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఎందుకు అమలుచేయడం లేదన్నారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌కు పలుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. నాయకులు ఎల్లయ్య, శ్రీహరి, లక్ష్మణ్, వేముల రాజేశం తదితరులున్నారు.

ట్రై సైకిల్ అందజేత

సిరిసిల్లటౌన్: పట్టణానికి చెందిన పాసికంటి సతీశ్ కుమార్ అనే దివ్యాంగుడు అనారోగ్యంతో బాధపడుతుండగా జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం గురువారం బాధితుడికి ట్రై సైకిల్‌ను అందజేశారు. సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యంకార్ శ్రీనివాస్, గణేశ్, రమేశ్ పాల్గొన్నారు.

అర్హులకు 'డబుల్' ఇళ్లు

ముస్తాబాద్: మండలంలోని గూడెంలో నిర్మాణంలో ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు త్వరలో అందిస్తామని తహసీల్దార్ సురేశ్ అన్నారు. గూడెంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను గురువారం పరిశీలించారు. ప్రస్తుతం ఎలక్ట్రిసిటీ, కలర్, ఫ్లోరింగ్ పనులు జరుగుతున్నాయని, పనులు త్వరలోనే పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. ఆర్ఐలు శ్యామ్, రఘు, మాజీ ఎంపీటీసీ శ్రీధర్, చిట్నేని శ్రీనివాస్‌రావు, శాడ శ్రీను తదితరులున్నారు.

ంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే చెక్కుల పంపిణీ నిలిపివేత

రుద్రంగి: అధికారుల నిర్లక్ష్యంతోనే మండలంలోని మానాల, గిరిజన తండా గ్రామాల కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయలేదని, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రతిపక్ష నాయకులు కావాలనే బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూము జలపతి, ఉపాధ్యక్షుడు తర్రె మనోహర్, డీసీసీ కార్యదర్శులు తర్రె లింగం, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కోనరావుపేట: మండలంలోని మరిమడ్లలో తెలంగాణ గ్రామీణ పేదల సంఘం అధ్యక్షుడిగా జింక సుధాకర్ నియమితులైనట్లు రాష్ట్ర కార్యదర్శి వెంకటాద్రి, జిల్లా కార్యదర్శి శ్రీహరి తెలిపారు. గ్రామంలో గురువారం సమావేశమైన సంఘ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా తిక్కల రాజు, కోశాధికారిగా కడకుంట్ల జలేందర్, మహిళా అధ్యక్షురాలిగా మాట్ల కరుణ, ఉపాధ్యక్షురాలిగా కడకుంట్ల లక్ష్మి, కోశాధికారిగా కొండం రాజవ్వ ఎన్నికయ్యారు. జిల్లా నాయకులు తాటిపర్తి శ్రీనివాస్, మండల నాయకులు దిలీప్‌కుమార్, జింక రాజేందర్, నర్సయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల గైర్హాజరుపై ఆగ్రహం



చందుర్తి: మండలంలోని కిష్టంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గైర్హాజరుపై జెడ్పీటీసీ నాగం కుమార్ గురువారం ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆరుగురు ఉపాధ్యాయులుకుగాను ఇద్దరు మాత్రమే హాజరుకావడంతో జెడ్పీటీసీ, గ్రామస్తులు అసహనం వ్యక్తంచేశారు. విద్యార్థులు లేక ఇక్కడ పనిచేసే ఉపాధ్యాయులను జిల్లాలోని వివిధ పాఠశాలలకు డిప్యూటేషన్‌పై పంపారు. కాగా ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రమోషన్లపై బదిలీపై వెళ్లిపోయారు, కానీ బదిలీ ఆ స్థానంలో ప్రస్తుతం మరో ఉపాధ్యాయురాలి పోస్టు మంజూరు చేశారు. ఇప్పటికైనా విద్యార్థులు లేని కిష్టంపేట జెడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయులను మండలంలో ఖాళీగా ఉన్న హైస్కూల్ కు డిప్యూటేషన్‌పై పంపించాలని కోరారు.

దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి



సిరిసిల్ల టౌన్: మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ: దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కురుమ సంఘం నాయకులు

సిరిసిల్లటౌన్: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిరిసిల్ల వాసవి కల్యాణ మండపంలో గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు సహకారం అందిస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, ప్రజాసంఘాల ప్రతి నిధులు తుల ఉమ, పిల్లి రేణుక, గుంటి వేణు, తదితరులు పాల్గొన్నారు. డీసీసీ కార్యాలయంలో జరిగిన వర్ధంతిలో ఆది శ్రీనివాస్ పాల్గొని కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. పార్టీజిల్లా అధ్యక్షుడు ఆగయ్య, టీఎస్‌పీటీడీసీ మాజీ చైర్మన్ ప్రవీణ్‌లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

వేములవాడ: పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడు గుంటి కనకయ్య ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని తెలంగాణ చౌక్‌లో నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, వైస్ ఎంపీపీ జక్కుల కవిత– తిరుపతి, జెడ్పీటీసీ నాగం కుమార్, కురుమ సంఘం నాయకులు శంకర్, శ్రీను, మల్లేశం, కృష్ణ, మహేశ్, పర్శరాం, బుగయ్య, తిరుపతి, అంజి, అనిల్, దేవరాజు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో గొల్లకురుమ సంఘాల నాయకులు రాగం నాగరాజు, చెవుల మల్లేశ్, తాడెపు రవి, ఎల్లం, శ్రీను, పాల్గొన్నారు.

బోయినపల్లి: దొడ్డి కొమురయ్య విగ్రహాలను ప్రభుత్వం గ్రామ గ్రామాన నెలకొల్పాలని జిల్లా కుర్మ సంఘం అధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య కోరారు. విలాసాగర్, బోయినపల్లిలో ఆయన వర్ధంతిని నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనీల్, దూస రామస్వామి ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించగా ఆయన చిత్రపటానికి ఉమ్మడి మండల గొల్ల కురుమ సంఘం అధ్యక్షుడు మెండె శ్రీనివాస్‌యాదవ్ పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. నాయకులు మాదుగుల మల్లేశం, ద్యాప దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: చందుర్తిలో కురుమసంఘం మండల అధ్యక్షుడు ఏనుగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దొ డ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, జెడ్పీటీసీ నాగం కుమార్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

'రైతుభరోసా'పై ప్రజాభిప్రాయ సేకరణ



ఎల్లారెడ్డిపేట: సమావేశానికి హాజరైన రైతులు

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సహకార అధికారి బుద్ధనాయుడు సమక్షంలో చైర్మన్ తన్నీరు బాపురావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రైతులు మాట్లాడారు. గత ప్రభుత్వం వందలాది ఎకరాలకు రైతుబంధు ఇచ్చి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. పంటలకు బోనస్ ఇవ్వాలని, కౌలు రైతులకు న్యాయం చేయాలని కోరారు. వ్యవసాయాధికారి వెంకటేశ్, మాజీ సర్పంచులు కిషన్‌రావు, రమేశ్, సీఈవో కృష్ణ, ఏఈవోలు, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: రైతు భరోసా పథకాన్ని అసైన్డ్ భూములకు సైతం వర్తింపజేయాలని సింగిల్‌విండో చైర్మన్ రామగిరి సుధీర్‌రావు అన్నారు. మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసాపై రైతుల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. సాగు భూములన్నింటికీ రైతు భరోసా ఇవ్వాలన్నారు. కార్యక్రమలంలో మండల వ్యవసాయాధికారి చాడ భూంరెడ్డి, జిల్లా సహకార సీనియర్ ఇన్‌స్పెక్టర్ వినోద్‌కుమార్, ఏఈవో ముకుంద్, డైరెక్టర్లు లక్ష్మణ్, సంతోష్‌రెడ్డి, సత్యంరెడ్డి, శ్రీరాం, నరహరి, గంగవ్వ, నారాయణ, రైతులు పాల్గొన్నారు.

ఐడియా అదిరె.. కోతులు బెదిరె



ముస్తాబాద్: కోతుల బెడదనుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు అవస్థలు పడుతున్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్‌కు చెందిన బీరయ్య తన ఎనిమిది ఎకరాల్లో వేసిన బీరతోటను కాపాడుడుకునేందుకు అదే మండలంలోని తెర్లుమద్ది గ్రామానికి చెందిన చింతల పెద్ద నర్సయ్య అనే కూలికి రోజు రూ.300 చెల్లిస్తూ చింపాంజి మాస్క్‌తో తోటకు కాపలాగా ఉంచుతున్నాడు. దీంతో చింపాంజిలా కనిపించే నర్సయ్యను చూసి కోతులు అటువైపు వెళ్లేందుకు బెదురుతున్నాయి. ఐడియా అదిరిందని.. తోటకు కోతుల బెడద తప్పిందని దారివెంట వెళ్లే వారు చర్చించుకుంటున్నారు.

బాధ్యతల స్వీకరణ



వేములవాడరూరల్: లక్ష్మీరాజంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ మండల ప్రత్యేకాధికారిగా లక్ష్మీరాజంను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. గురువారం బాధ్యతలు చేపట్టగా ఎంపీవో రమేశ్ ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ మండల ప్రత్యేకాధికారిగా జిల్లా అడిట్ ఆఫీసర్ బి.స్వప్న గురువారం బాధ్యతలు చేపట్టారు. వేములవాడ అర్బన్ మండల ఎంపీపీ పదవీకాలం ముగియడంతో మండల స్పెషల్ అధికారిని నియమించారు.

కోనరావుపేట: మండల ప్రత్యేకాధికారిగా వేములవాడ ఆర్డీవో ఎస్.రాజేశ్వర్ బాధ్యతలు స్వీకరించారు. మండలపరిషత్ కార్యాలయంలో ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎల్లారెడ్డిపేట: మండల ప్రత్యేకాధికారిగా జిల్లా వ్యవసాయాధికారి వడ్డేపల్లి భాస్కర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను మండల అధికారులు ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ అధ్యక్షుల పదవి కాలం గురువారంతో ముగియడంతో ప్రత్యేకాధికారిగా భాస్కర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల ప్రత్యేధికారులు, ప్రజలు అభివృద్ధికి సహకరించాలన్నారు. ఎంపీడీవో సత్త య్య, ఎంపీవో వజీర్, ఏవో భూంరెడ్డి, కార్యదర్శులున్నారు.

రుద్రంగి: మండల స్పెషల్ ఆఫీసర్‌గా రాధాబాయిని నియమించగా బాధ్యతలు స్వీకరించారు. ఎంపీవో సుధాకర్, కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, తదితరులున్నారు.

బోయినపల్లి: బోయినపల్లి మండల ప్రత్యేకాధికారిగా జిల్లా మత్స్యశాఖ అధికారి జి. శివప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో బీమా జయశీలతో పాటు, మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు ఆయనకు స్వాగతం పలికారు.

చందుర్తి : మండల ప్రత్యేకాధికారిగా జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కొమురయ్య బాధ్యతలను స్వీకరించారు. మండల ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రదీప్ కుమార్, మండల పశువైద్యాధికారి నితీన్‌కుమార్, మండల పరిషత్ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు.

తంగళ్లపల్లి: ఇల్లంతకుంట, తంగళ్లపల్లి మండలాలకు ప్రత్యేకాధికారులుగా గురువారం అధికారులు బాధ్యతలు చేపట్టారు. తంగళ్లపల్లి స్పెషల్ అధికారిగా సిరిసిల్ల ఆర్డీవో రమేశ్, ఇల్లంతకుంట ప్రత్యేకాధికారిగా జిల్లా కోఆపరేటివ్ అధికారి బుద్ధనాయుడు బాధ్యతలు చేపట్టారు. ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గాలు కొలువుదీరే వరకు మండలాల్లో, గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన సాగనుంది. ఎంపీడీవోలు శ్రీనివాసమూర్తి, లక్ష్మీనారాయణ, ఎంపీవో జోగం రాజు, సిబ్బంది స్వాగతం పలికారు.